నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

చిక్కడపల్లి, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి): ఆజామాబాద్ డివిజన్ పరిధిలో శనివారం విద్యుత్ సరఫరా ఉండదని ఏడీఈ నాగేశ్వరరావు తెలిపారు. బౌద్ధనగర్ పరిధిలో ఉదయం 10.30నుంచి 12వరకు, హర్రాజ్‌పెంట పరిధిలో మధ్యాహ్నం 2నుంచి 3.30 వరకు, మదర్‌డైరీ పరిధిలో సాయంత్రం 4.30నుంచి 5.15 వరకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు.



ముషీరాబాద్ ఎమ్మెల్యే గోపాల్ దంపతులకు పూలాభిషేకం చేసిన బీఆర్ఎస్ భోలక్‌పూర్ డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాసరావు తదితరులు

నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయం: ఎమ్మెల్యే

ముషీరాబాద్, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి): ముషీరాబాద్ నియోజకవర్గ అభివృద్ధియే తన ప్రథమ ధ్యేయమని ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. దసరా పండుగను పురస్కరించుకుని బీఆర్ఎస్ భోలక్‌పూర్ డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే దంపతులకు పార్టీ నాయకులు పూలాభిషేకం నిర్వహించారు. రాజకీయాలకతీతంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామని ఎమ్మెల్యే గోపాల్ తెలిపారు. రోడ్లు, డ్రైనేజీ, తాగునీటి పైపులైన్లను ఆధునీకరించామని చెప్పారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ భోలక్‌పూర్ డివిజన్ ఉపాధ్యక్షుడు శంకర్‌గౌడ్. నాయకులు ప్రవీణ్, భీమ్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.



అలయ్ బలయ్ కార్యక్రమంలో పాల్గొన్న కాచిగూడ కార్పొరేటర్ ఉమాదేవి తదితరులు

అలయ్ బలయ్ కార్యక్రమంలో బీజేపీ నేతలు

బర్కత్‌పుర, గోల్నాక, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి): నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో హరియాణా మాజీ గవర్నర్ దత్తాత్రేయ, ఆయన కూతురు బండారు విజయలక్ష్మి నిర్వహించిన అలయ్ బలయ్ కార్యక్రమానికి బర్కత్‌పుర, గోల్నాక బీజేపీ నేతలు హాజరయ్యారు. కార్యక్రమంలో కాచిగూడ కార్పొరేటర్ కన్నె ఉమాదేవి, బీజేపీ సెంట్రల్ జిల్లా ఉపాధ్యక్షుడు రమేశ్‌యాదవ్, అంబర్‌పేట నియోజకవర్గ నేతలు చింతల శ్రీనివాస్‌ముదిరాజ్, అజయ్‌కుమార్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

టీటీడీ బ్రహ్మోత్సవాల్లో చిక్కడపల్లి విద్యార్థులు



తిరుమల తిరుపతి దేవస్థానం బ్రహ్మోత్సవాల ముగింపు కార్యక్రమంలో చిక్కడపల్లికి చెందిన కథక్ కళాక్షేత్ర విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కథక్ నృత్యాన్ని ప్రదర్శించి భక్తులను ఆకట్టుకున్నారు. కథక్ కళాక్షేత్ర డైరెక్టర్ అంజుబాబు పర్యవేక్షణలో కథక్ నృత్య విభావరి కార్యక్రమాన్ని భక్తులు ఆసక్తిగా తిలకించారు.

- చిక్కడపల్లి, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి)

● రాజ్‌నాథ్‌కు స్వాగతం



నగర పర్యటనకు వచ్చిన కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌కు శుక్రవారం బేగంపేట విమానాశ్రయంలో స్వాగతం పలుకుతున్న బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎన్.గౌతమ్‌రావు తదితరులు

- బర్కత్‌పుర, ఆంధ్రజ్యోతి



షిరిడీ సాయిబాబా సమాధి ఉత్సవాల్లో పాల్గొన్న సాయిఫ్రెండ్స్ అసోసియేషన్ సభ్యులు

ఘనంగా షిరిడీ సాయి సమాధి ఉత్సవాలు

కవాడిగూడ, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి): షిరిడీ సాయిబాబా 107వ సమాధి ఉత్సవాలను కవాడిగూడలోని తాళ్లబస్తీలో సాయిఫ్రెండ్స్ అసోసియేషన్ సభ్యులు ఘనంగా నిర్వహించారు. అసోసియేషన్ అధ్యక్షుడు రాసమల్ల మహేశ్ మాట్లాడుతూ, ఈ నెల 10 వరకు షిరిడీ సాయిబాబా సమాధి ఉత్సవాలు నిర్వహిస్తామని తెలిపారు. నగరంలో ఎక్కడా లేని విధంగా 41 సంవత్సరాలుగా కవాడిగూడలో నిర్వహిస్తున్నట్టు ఆయన తెలిపారు. శనివారం పుష్పార్చన, ఆదివారం అన్నదానం, సోమవారం పల్లకీ సేవ, మంగళవారం మంగళగౌరీ పూజ, బుధవారం పాలు పంపిణీ, గురువారం ప్రత్యేక అభిషేకం నిర్వహిస్తామని చెప్పారు. శుక్రవారం సాయిబాబా రథోత్సవంతో ఉత్సవాలు ముగుస్తాయని మహేష్ తెలిపారు.



ఎమ్మెల్యే ముఠా గోపాల్‌కు దసరా శుభాకాంక్షలు తెలియజేస్తున్న బీఆర్ఎస్ నేత శ్రీనివాస్‌గుప్త తదితరులు



టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్‌ను సన్మానిస్తున్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నాగభూషణం తదితరులు



మాజీ ఎంపీ అంజన్‌కుమార్‌యాదవ్‌కు దసరా శుభాకాంక్షలు తెలియజేస్తున్న కాంగ్రెస్ పార్టీ సికింద్రాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి నర్సింగరావు తదితరులు



మంత్రి వివేక్‌వెంకటస్వామికి దసరా శుభాకాంక్షలు తెలియజేస్తున్న తెలంగాణ మాల వారియర్స్ వ్యవస్థాపక అధ్యక్షుడు జంగా శ్రీనివాస్ తదితరులు

సంబురంగా దసరా

ఘనంగా విజయదశమి వేడుకలు.. రావణదహనంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు



రావణదహనంలో పాల్గొన్న బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ వినయ్‌కుమార్



కవాడిగూడ కార్పొరేటర్ రచనశ్రీకి దసరా శుభాకాంక్షలు తెలియజేస్తున్న బీజేపీ రాష్ట్ర నాయకులు వెంకటేష్, ప్రభాకర్, ఓంసాయి తదితరులు



భోలక్‌పూర్ దేవుని తోటలో గల భవాని శంకర ఆలయంలో జమ్మిపూజ చేస్తున్న ఆలయ కమిటీ చైర్మన్ మేడి సురేష్‌కుమార్, ఆలయ ఈవో జ్యోతి



కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి దసరా శుభాకాంక్షలు తెలియజేస్తున్న బీజేపీ సీనియర్ నాయకుడు చింతల శ్రీనివాస్ ముదిరాజ్ తదితరులు



ముషీరాబాద్: రావణదహనంలో పాల్గొన్న బీఆర్ఎస్ యువ నాయకుడు ముఠా జైసింహ

ముషీరాబాద్, అంబర్‌పేట జోన్ బృందం, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి): చెడుపై మంచి సాధించిన విజయంలో భాగంగా నిర్వహించుకునే దసరా పండుగను ముషీరాబాద్, అంబర్‌పేట నియోజకవర్గ ప్రజలు గురువారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఉదయం ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలువురు ఆయుధపూజ, వాహనపూజ కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం కొత్త బట్టలు ధరించి ప్రజలందరూ ఒక చోటకు చేరుకున్నారు. వేద బ్రాహ్మణ పండితుల ఆధ్వర్యంలో శమీ పూజ చేశారు. అనంతరం పలు ప్రాంతాల్లో రావణ దహనం చేశారు. పాలపిట్టను దర్శించుకున్న ప్రజలు జమ్మిఆకును ఒకరికొకరు ఇచ్చిపుచ్చుకుంటూ ఆత్మీయ ఆలింగనాల మధ్య దసరా శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఠా గోపాల్, కార్పొరేటర్ రచనశ్రీ, ప్రభుత్వ సలహదారు వేణుగోపాల్, బీఆర్ఎస్ జైసింహ పాల్గొన్నారు.



కాషాయ జెండాను ఆవిష్కరించిన కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు

కాషాయ జెండా ఆవిష్కరణ

ముషీరాబాద్: విజయదశమిని పురస్కరించుకుని ముషీరాబాద్ డివిజన్ శివాలయం చౌరస్తాలో కాషాయ జెండాను ఆవిష్కరించారు. రాజకీయాలకు అతీతంగా బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతలు ఐక్యంగా ప్రత్యేక పూజలు, కుంకుమార్చన చేశారు. కార్యక్రమంలో బీజేపీ నేతలు నందు, నవీన్‌గౌడ్, బీఆర్ఎస్ నాయకులు శివ, శ్రీధర్‌చారి, రామారావు, కాంగ్రెస్ నాయకులు నాగభూషణంగౌడ్, వెంకటేశ్, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.



చిక్కడపల్లి: వేంకటేశ్వరాలయంవద్ద రావణదహనం

లక్ష జనాభాకు ఒక నిరాశ్రయ సెంటర్ ఉండాలి

● పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు



సమావేశంలో మాట్లాడుతున్న వెంకటరెడ్డి తదితరులు

బర్కత్‌పుర, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి): సుప్రీం కోర్టు సూచనల మేరకు లక్ష జనాభాకు ఒక నిరాశ్రయ సెంటర్ ఉండాలని పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు వెంకటరెడ్డి, ఇందిరా, జయశ్రీ, అంబిక, అనురాధ, అరుణ్మయి, రేణుక, రాము, ఫిరోజ్, సాగర్‌లు అన్నారు. కోటిన్నర జనాభా ఉన్న హైదరాబాద్‌లో కేవలం 13 నిరాశ్రయ సెంటర్లు మాత్రమే ఉన్నాయని వారన్నారు. కాచిగూడ రైల్వే స్టేషన్ వద్ద నిరాశ్రయులకు అండర్‌దీ స్టార్స్ కార్యక్రమం నిర్వహించారు. క్యాంపెయిన్ ఫర్ సిటిజన్స్ షెల్టర్స్, నిరాశ్రయ శ్రామిక సంఘటన్, బాల్యమిత్ర నెట్‌వర్క్, పీపుల్స్ కలెక్టివ్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చిల్డ్రన్స్, జీహెచ్‌ఎంసీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. రోడ్లపై ఉంటున్న నిరాశ్రయులకు జీవించే హక్కు ఉంటుందని, వారికి వసతి, ఆహారం, వైద్యం, విద్య, ఉపాధి అవకాశం కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని వారు అన్నారు. నిరాశ్రయుల కోసం ఉచిత వైద్య శిబిరం నిర్వహించి ఆహారం, దుస్తులను అందజేశారు.



మహాత్మానగర్‌లో గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న బీజేపీ భోలక్‌పూర్ అధ్యక్షుడు రాజశేఖర్



కాచిగూడ రైల్వే స్టేషన్ వద్ద పరిసరాలను శుభ్రం చేస్తున్న రైల్వే జీఎం సంజయ్‌కుమార్ శ్రీవాత్సవ

గాంధీజీ బాటలో నడవాలి: నేతలు

ముషీరాబాద్, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్కరూ మహాత్మాగాంధీ బాటలో నడవాలని బీజేపీ ముషీరాబాద్ డివిజన్ అధ్యక్షుడు రాజశేఖర్ అన్నారు. గాంధీ జయంతి సందర్భంగా గురువారం భోలక్‌పూర్ మహాత్మానగర్‌లో ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం దేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడంలో గాంధీ చేసిన కృషిని గుర్తు చేశారు. అలాగే గాంధీ ఆస్పత్రి వద్ద ఉన్న ఆయన విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ లీగల్‌సెల్ రాష్ట్ర కన్వీనర్ సయ్యద్ మోహినొద్దీన్ పూలమాల వేసి నివాళులర్పించారు. దిశా కమిటీ హైదరాబాద్ జిల్లా సభ్యుడు నందగిరి నర్సింహ, బీజేపీ నేతలు కనకేష్‌కుమార్, సత్యనారాయణ, రాజు తదితరులు పాల్గొన్నారు.

నల్లకుంట: తిలక్‌నగర్‌లో గాంధీ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నల్లకుంట డివిజన్ అధ్యక్షుడు లక్ష్మణ్, నాయకులు శివకృష్ణ, అనిల్‌కుమార్, రాజ్‌కుమార్, రాజు తదితరులు పాల్గొన్నారు.

బర్కత్‌పుర: గాంధీ జయంతిని పురస్కరించుకుని కాచిగూడ రైల్వే స్టేషన్‌లో స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్టేషన్ ప్రాంగణాన్ని దక్షిణ మధ్య రైల్వే జీఎం సంజయ్‌కుమార్ శ్రీవాత్సవ అధికారులతో కలిసి శుభ్రం చేశారు. సఫాయిలను సత్కరించారు. వ్యాసరచన, డ్రాయింగ్ పోటీ విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. ఉద్యోగులు పరిశుభ్రత అనే అంశంపై వీధి నాటకాన్ని ప్రదర్శించారు. స్వచ్ఛత అనే అంశంపై సాంస్కృతిక కార్యక్రమం నిర్వహించారు.

చిక్కడపల్లి: చిక్కడపల్లి లైబ్రరీలో గురువారం గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. హైదరాబాద్ నగర కేంద్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొట్లూరు పద్మజ, లైబ్రరీ ఉద్యోగులు పాల్గొన్నారు.

వేర్వేరు ప్రాంతాల్లో ఇద్దరి ఆత్మహత్య

బర్కత్‌పుర, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి): వేర్వేరు ప్రాంతాల్లో ఇద్దరు ఆత్మహత్య చేసుకున్నారు. అనారోగ్య కారణాలతో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్, భర్త వదిలేయడంతో గృహిణి ఆత్మహత్య చేసుకున్నారు. కాచిగూడ రైల్వే పీఎస్ సీఐ ఎల్లప్ప తెలిపిన వివరాల ప్రకారం.. రామంతాపూర్ సాయిచిత్రనగర్‌లో నివాసం ఉంటున్న సురేష్‌కార్తీక్(43) వృత్తిరీత్యా సాఫ్ట్‌వేర్ ఇంజనీర్. ఆయనకు కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్ జరిగింది. కొంత కాలంగా ఆయన అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నాడు, జీవితంపై విరక్తి చెందిన సురేష్‌కార్తీక్ గురువారం రాత్రి డబీర్‌పుర - మలక్‌పేట రైల్వే స్టేషన్ల నడుమ రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. అనారోగ్య కారణాలతో చనిపోతున్నట్లు సూసైడ్ నోట్ రాశాడు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

ముగ్గుబస్తీలో గృహిణి..

కవాడిగూడ: భర్త వదిలేయడంతో మనస్తాపానికి గురైన ఓ గృహిణి ఆత్మహత్య చేసుకుంది. ఈ సంఘటన గురువారం రాత్రి 11 గంటల సమయంలో జరిగింది. గాంధీనగర్ పీఎస్ సీఐ బోసేకిరణ్ తెలిపిన వివరాల ప్రకారం.. గాంధీనగర్ పీఎస్ పరిధిలోని కవాడిగూడ ముగ్గుబస్తీలో నివాసం ఉంటున్న సునీత (48) బాలరాజు భార్యాభర్తలు. వీరికి ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. కొంత కాలంగా భర్త బాలరాజు సునీతతో దూరంగా ఉండడంతో ఆమె మద్యానికి అలవాటు పడింది. ఈ క్రమంలో గురువారం రాత్రి 10- 11 గంటల సమయంలో ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. సమాచారం అందుకున్న గాంధీనగర్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని సునీతను ఆస్పత్రికి తరలించారు. అప్పటికే ఆమె మృతి చెందినట్టు వైద్యులు తెలిపారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని ఆమె మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రి మార్చురీకి తరలించారు.



సన్మాన గ్రహీతలతో వంశీ రామరాజు

ఆకట్టుకున్న గాన విభావరి

చిక్కడపల్లి, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి): ప్రముఖ గాయనీగాయకులు ఆలపించిన సినీ సంగీత విభావరి శ్రోతలను ఆకట్టుకుంది. శుక్రవారం త్యాగరాయ గానసభలో స్వరరాగ స్రవంతి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. గాయకులు బాలకామేశ్వరరావు, సురేఖ, శ్రీదేవితో పాటు పలువురు గాయనీగాయకులు విభావరిలో పాల్గొని శ్రావ్యగానంతో శ్రోతలను రంజింపచేశారు. అనంతరం వారిని వంశీ సంస్థల అధినేత వంశీ రామరాజు సత్కరించారు.

ఘనంగా శంకరశర్మ జయంతి

నల్లకుంట, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి): ప్రముఖ సంగీత విద్వాంసులు, సరస్వతి సంగీత విద్యాలయం వ్యవస్థాపకుడు పోపూరి శంకరశర్మ 105వ జయంతి కార్యక్రమం సరస్వతి సంగీత విద్యాలయం ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాగ్‌అంబర్‌పేటలోని షిరిడీ సాయిబాబా ఆలయంలో భక్తి సంగీత కచేరీ నిర్వహించారు. ప్రముఖ సంగీత విద్వాంసులు పోపూరి శ్రీనివాసశర్మ, వర్ధమాన గాయనీమణులు తేజస్విని, యశస్వినిలచే భక్తి గీతాలను హృద్యంగా ఆలపించి సంగీత ప్రియులను ఆహ్లాదపరిచారు. సంగీత విద్యాలయం విద్యార్థులు దివిజ, సాయి, సంధ్య, హితాన్ష్, మనోజ్ఞ, అభిజ్ఞ, అద్వైత్, అద్రిత్, అభియ్‌ల గానం ఆహూతులను ఆకట్టుకుంది. భక్తి సంగీత కచేరీకి వయోలిన్ అచ్యుతకుమారి, తబల హరప్రజ్వల, మృదంగం దుర్గాకుమార్‌లు వాద్య సహకారం అందించారు. ఈ కార్యక్రమంలో శరత్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ హనుమాన్ కృష్ణ, సంగీత విద్యాలయం ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



చిక్కడపల్లి వివేక్‌నగర్‌లో బతుకమ్మలను అందంగా పేర్చిన విజేతలకు బహుమతులు అందజేసిన కిరణాలు సాంఘిక సంక్షేమం అధ్యక్షురాలు, మాజీ కార్పొరేటర్ శైలజాగోపాల్

- చిక్కడపల్లి, (ఆంధ్రజ్యోతి)

జగజ్జనని.. ఐశ్వర్య ప్రదాయిని



ముషీరాబాద్ మహాకాళి దేవాలయంలో దుర్గామాతకు పూజలు చేసిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు శ్రీధర్‌చారి, కాంగ్రెస్ ముషీరాబాద్ బీ-బ్లాక్ కమిటీ ఉపాధ్యక్షుడు పట్నం నాగభూషణం



పార్శిగుట్ట: దుర్గామాత పూజలో పాల్గొన్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు హరిబాబుయాదవ్ తదితరులు




రంగానగర్‌లో అమ్మవారి పూజలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు ముఠా జైసింహ

ముషీరాబాద్, అంబర్‌పేట జోన్ బృందం, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి): దసరా పండుగను పురస్కరించుకుని ముషీరాబాద్, అంబర్‌పేట నియోజకవర్గాల్లో దేవీ శరన్నవరాత్రి వేడుకలు ఘనంగా జరిగాయి. ఆలయాలు, కాలనీలు, బస్తీలు, ప్రధాన కూడళ్లలో ఏర్పాటు చేసిన మండపాల్లో కొలువుదీరిన అమ్మవారిని భక్తులు దర్శించుకున్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఠా గోపాల్, కార్పొరేటర్లు, కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.



ప్రత్యేక పూజలో పాల్గొన్న ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్



మహాలక్ష్మీదేవి అలంకరణలో లోయర్ ట్యాంక్‌బండ్ కనకాల కట్టమైసమ్మ అమ్మవారు



రాంనగర్: అమ్మవారిని దర్శించుకున్న ముషీరాబాద్ కార్పొరేటర్ సుప్రియా నవీన్‌గౌడ్



భరత్‌నగర్‌లో అమ్మవారిని దర్శించుకున్న బీజేపీ రాష్ట్ర నాయకుడు నందు, శ్రీధర్ తదితరులు